

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



దళారుల మాయాజాలం



రుద్రవరం మండలం వి.నాగిరెడ్డిపల్లె మెట్ట సమీపంలో రహదారిపై ఆరబోసిన మొక్కజొన్నలు

- క్వింటాకు 3 నుంచి 4 కేజీల తరుగు
- మొక్కజొన్న కొనుగోళ్లలో దందా
- జిల్లాలో 1.38 లక్షల ఎకరాల్లో సాగు
- అధిక వర్షాలతో తగ్గిన దిగుబడులు
- నష్టపోతున్నామంటున్న రైతులు

రైతులను నట్టేట ముంచడంలో దళారులు ముందుంటారు. దళారులు, వ్యాపారులు సిండికేట్ అయి రైతులను నష్టాల ఊబిలోకి కూరుకుపోయేలా చేస్తున్నారు. దళారి చెప్పిందే ధర, వ్యాపారి కొన్నదే సరుకు అన్న విధంగా కొనసాగుతోంది. ఖరీఫ్‌లో జిల్లాలో 1.38లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగుచేశారు. అధికసంఖ్యలో మొక్కజొన్న సాగు చేసింది కౌలురైతులే. ఒక్కో ఎకరాకు 22 నుంచి 28 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాకు కేజీ తరుగు తీయాల్సి ఉండగా అదనంగా 3 నుంచి 4 కేజీలు తరుగు తీస్తున్నారని రైతులు వాపోయారు. నోరు మెదిపితే ఆ సరుకు కొనుగోలు చేయకుండా చేస్తున్నారు.

రుద్రవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మొక్కజొన్నను 1,38,520 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. గతేడాది కంటే ఈ ఏడాది మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగింది. రైతులు కంటికి రెప్పలా కాపాడుకుని పంటను దిగుబడి తీసే ప్రయత్నంలో మూలిగే నక్కపై తాటికాయపడ్డట్లు అధికవర్షాలు రైతుల గుండెలను పిండేసింది. మొక్కజొన్న కొ నుగోళ్లలో దళారులదే రాజ్యం కొనసాగుతోంది. చేసేదేమీ లేక వారు అడిగిన ధరకు అమ్ముకుంటున్నామని వాపోయారు. సరుకు మొక్కజొన్నలు మేచరు (తేమ శాతం) చూసి వారు పెట్టిందే రేటు అడిగిందే ధరగా కొనసాగుతుంది. వంద కేజీల మొక్క జొన్న లు కొనుగోలుచేసి అందులో నాలుగు కేజీలు తరుగు చొప్పున వ్యాపారులు దళారులు దోపిడీ చేస్తున్నారు. ప్రశ్నిస్తే ఇష్టముంటే ఇవ్వు, లేదంటే లేదు అని ముఖాన చెప్పేస్తున్నారు. రెండు గోనె సంచులకు కిలో తూకం వెళ్లినా రెండు కేజీలు అదనంగా తరుగు తీస్తున్నారని రైతులు లబోదిబోమంటున్నారు. ఎకరాకు 22 నుంచి 28 క్వింటాళ్లు దిగుబడి వస్తుంది. కాస్త రేటు ఉందిలే అని ఆశగా కోతలు కోశాం. రేటు చూస్తే ఒక్కసారిగా పడిపోయిందని రైతులు వాపోయారు. ఇలాగైతే రైతులు వ్యవసాయం చేయడం కష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల రాజ్యాన్ని అడ్డుకుని మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలని కోరారు.



బస్తాలకు నింపి లారీకి లోడు చేస్తున్న దృశ్యం

రూ.3,000 నుంచి రూ.1,950కు తగ్గిన ధర

సెప్టెంబరు మాసంలో మొక్కజొన్న ధర క్వింటా రూ.3,100 పలికింది. అక్టోబరు రాగానే రూ.1900, 1950కు క్వింటా ధర పడిపోయింది. అంటే ఒక క్వింటాపై రూ.250 రైతులు నష్టపోతున్నాడు. వ్యాపారులు, దళారులు సిండికేట్‌గా మారి ధర తగ్గిస్తున్నారని రైతుల ఆవేదన. ఒక్కో మొక్కజొన్న ప్యాకెట్‌కు 62 కేజీల వరకు తూకం వేస్తారు. ఒక ప్యాకెట్ బస్తాలో 50కేజీలు మాత్రమే ఉంచాలి. ఉదాహరణకు వంద ప్యాకెట్లు 62 కేజీల చొప్పున తూకం వేస్తారు. 100కేజీల చొప్పున లెక్కించి లేని గోనె సంచులకు క్వింటాకు అదనంగా 3నుంచి 4కేజీలు తరుగు జోడించి రైతులను మోసం చేస్తున్నారు. అదనంగా ఉన్న కేజీలకు లేని సంచులు జోడించి రైతుల నుంచి తరుగు కొట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధిక వర్షాలతో..

మొక్కజొన్న పంట దెబ్బతినడానికి అధిక వర్షాలు కూడా కారణం. వాన దెబ్బకు మొక్కజొన్న పంట దిగుబడి పడిపోయింది. రైతులు ఆశించిన మేర మొక్కజొన్న దిగుబడి రాలేదు. ధర చూస్తే అంతంత మాత్రమే ఉంది. ఒక వైపు ధర లేక మరో వైపు వర్షంతో దిగుబడి తగ్గి రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోయారు.

గిట్టుబాటు ధర కల్పించాలి



ఎనిమిది ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. రెండెకరాలు సొంత భూమి, ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని ఎకరాకు రూ.35వేలు పెట్టుబడి పెట్టా. రైతులు పండించిన మొక్కజొన్న పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి, దళారులు, వ్యాపారులు సిండికేట్ అయి రైతులను దోచేస్తున్నారు.

● నాగయ్య, రైతు, రుద్రవరం

వర్షంతో తగ్గిన దిగుబడి



మొక్క జొన్న చేతికందే సమయంలో వర్షాలు కురిశాయి. అధిక వర్షాలతో మొక్కజొన్న దిగుబడిపై ప్రభావం పడింది. దిగుబడి ఒక్కసారిగా పడిపోయింది. పెట్టుబడులు కూడా చేతికందని పరిస్థితి.

● వెంకటసుబ్బయ్య, రైతు, రుద్రవరం

నష్ట పరిహారం చెల్లించాలి



వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన ధర క్విం టాకు రూ.2400కు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. దళారుల దోపిడీ నుంచి రైతులను రక్షించాలి.

● రామచంద్రుడు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి

శ్రీశైలం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా

కర్నూలు జేసీకి అదనపు బాధ్యతలు



నంద్యాల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న నూరుల్ ఖమర్‌కు శ్రీశైలం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను ఇటీవల ప్రభుత్వం బదిలీ చేసింది. దీంతో ముఖ్యమైన ప్రాజెక్టు కావడంతో కర్నూలు జేసీకి అదనపు బాధ్యతలను అప్ప గించారు. త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

22 నుంచి స్కూల్ గేమ్స్ పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన విద్యార్థులకు ఈనెల 22 నుంచి అండర్-14, 17 క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి టి.కృష్ణ శనివారం తెలిపారు. విభాగాల వారీగా బాలబాలికలకు హాకీ, బాస్కెట్‌బాల్ ఎంపిక ఉంటుందన్నారు. కర్నూలు నగరంలోని డీఎస్‌ఏ అవుట్‌డోర్ ఔట్‌డోర్ స్టేడియం, కర్నూలులో ఎస్‌టీబీసీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న వాలీబాల్ డీఎస్‌ఏ స్టేడియంలో ఎంపిక ఉందన్నారు. కర్నూలు మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు ఈ నెల 21న (అర్బన్, రూరల్) అన్ని క్రీడాంశాలలో ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డి.సుంకారావు తెలిపారు. ఈ నెల 21న బాలురు, 22న బాలికలకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాల కోసం 9885803253, 9177482702లను సంప్రదించాలని కోరారు.

21న నంద్యాలలో..

ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి అండర్-14, 17 బాలబాలికలకు నంద్యాల డీఎస్‌ఏ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 21న టెన్నిస్, ఫెన్సింగ్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ కార్యదర్శులు కృష్ణ, బి.విశ్వనాథ్ తెలిపారు.

మెడికల్ కాలేజీలపై వైసీపీ యాగీ

● బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న కేఎస్ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు

కల్లూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మెడికల్ కళాశాలలపై వైసీపీ నానా యాగీ చేస్తోందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కేఎస్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన కల్లూరు మండలంలోని శరీన్‌నగర్‌లోని విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని, అందులో భాగమే కోటి సంతకాల సేకరణ అన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పీపీపీ అంటే తెలియని వైసీపీ విష ప్రచారానికి పరిమితమై ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం మెడికల్ కళాశాలల నిర్వహణపై జీఓ 108 విడుదల చేసిందన్నారు. అందులో 15 శాతం సెంట్రల్‌పూల్ కోటా మినహా 85 శాతంలో సగం కన్వీనర్ కోటా మిగిలిన సగం యాజమాన్య కోటా, ఎన్‌ఆర్ఐ కోటా కింద సాట్లు భర్తీ చేసేలా జీఓ ఇచ్చింది వైసీపీ కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం మైనార్టీ సెల్ అధ్యక్షుడు పిరోజ్, పాణ్యం తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు పీయూ.మాదన్న. జనార్దన్ ఆచారి, ఎన్వీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

రూ.13 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన నరేశ్



ఏసీబీ అధికారులకు పట్టుబడిన తుగ్గలి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేశ్

పత్తికొండ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): తుగ్గలి మండలం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేశ్ శనివారం కార్యాలయంలో రూ.13 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపీటీసీ రాజు గత ఏడాది గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.1.3 లక్షలు విలువ చేసే మట్టిరోడ్డు పనులు చేశారు. అందుకు సంబంధించి మండల పరిషత్ గ్రాంట్ ద్వారా అధికారులు బిల్లులు చెల్లించాల్సి ఉంది. రోడ్డు కొలతలను ఎంబుక్ నమోదు కోసం పనుల విలువలో 10శాతం తనకు లంచం ఇవ్వాలని ఏఈ నరేశ్ డిమాండ్ చేశాడు. తనకు పెద్దగా లాభం మిగలలేదని, 10 శాతం కాకుండా అంతో ఇంతో ఇస్తానని రాజు ఆయనను పలుమార్లు కలిశారు. 10శాతం ఇస్తేనే ఎంబుక్‌లో నమోదు చేస్తామని ఏఈ చెప్పడంతో ఎంపీటీసీ రాజు కర్నూలులో ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. శనివారం సాయంత్రం పత్తికొండ సబ్ డివిజన్ కార్యాల యంలో ఉన్న ఏఈ నరేశ్ రూ.13 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ సోమన్న సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ మాట్లాడుతూ ఏఈ నరేశ్‌పై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు శ్రీనివాసులు, రాజు, ప్రభాకర్, కృష్ణయ్య ఉన్నారు.

ఉల్లి రైతు కన్నీరు

● ధర లేక పంటలను దున్నేస్తున్న అన్నదాతలు



ట్రాక్టర్‌తో ఉల్లిని దున్నివేస్తూ శనగ విత్తనం వేస్తున్న రైతు

కోడుమూరు రూరల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టించిన రైతుకు ఆవేదన మిగిలింది. రూ. లక్షలు ఖర్చు చేసి పంటను పండిస్తే కోత కూలీలకు గిట్టుబాటు కావడం లేదు. తల్లి చేయని మేలు ఉల్లి చేస్తుందని సామెత. అయితే మార్కెట్ మాయాజాలంతో ఉల్లి రైతులు తల్లడిల్లుతున్నారు. మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన గిడ్డయ్య వర్షాధారం కింద 13 ఎకరాల్లో ఉల్లి సాగు చేశారు. నాటు, కలుపులు, ఎరువులు, పిచికారీ తదితర ఖర్చులు ఎకరాకు రూ. 60 వేలు అయింది. ఇప్పుడు పంట పీకడం, కోత, కల్లం చేర్చడం, గ్రేడింగ్, మార్కెట్‌కు తరలించడం వంటి ఖర్చుల కింద మరో రూ. 20 వేలు వస్తుంది. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో ఉల్లిపంటకు గిట్టుబాటు ధర అందడం లేదు. లభిస్తున్న ధరలతో నష్టమే తప్ప కోత ఖర్చులకు సరిపోవని రైతులు పంటను తొలగించడానికి సిద్ధపడ్డారు. శనివారం 5 ఎకరాల్లో సాగు చేసిన ఉల్లిని ట్రాక్టర్‌తో దున్నేస్తూ శనగ, జొన్న విత్తనం వేశారు. ఆదివారం మరో 8 ఎకరాల ఉల్లిని తొలగించి విత్తనం వేయనున్నట్లు రైతు తెలిపారు. ఇంటిల్లిపాది కష్టమంతా మట్టిపాలు అయ్యిందని, రూ. 7.8 లక్షలు నష్టపోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు.

13 ఎకరాల్లో సాగు చేశాను



వర్షాధారం కింద 13 ఎకరాల్లో ఉల్లి సాగు చేశాను. గిట్టుబాటు ధర లభిస్తుందనే నమ్మకంతో అప్పుచేసి పెట్టుబడి పెట్టాను. నాలుగు నెలలు కంటికి రెప్పలా కాపాడుకుని పంట పండిస్తే కోత కూలీలకు గిట్టుబాటు కావడం లేదు. పంట పండించి వ్యాపారుల చేతిలో పెట్టాల్సి వస్తోంది. మార్కెట్ నుంచి ఒట్టిచేతులతో తిరిగి రావడం తప్ప మిగిలేదేమి లేదు. అందుకే పంటను దున్నివేసి వేరే పంట వేశాను.

● గిడ్డయ్య, వెంకటగిరి

కావేటి కష్టాలు

- రెండు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగు
- రాకపోకలకు ఆటంకం
- నేతల హామీలు నీటి మూటలు
- ఇంకెన్నాళ్లీ అవస్థలంటున్న గ్రామస్థులు



ఉధృతంగా ప్రవహిస్తున్న కావేటి వాగును దాటుతున్న గ్రామస్థులు

పాణ్యం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కాస్త భారీ వర్షం కురిసిందంటే ఆ గ్రామస్థులకు హడల్. గ్రామం నుంచి బయటికి రావాలన్నా.. గ్రామానికి వెళ్లాలన్నా కావేటి వాగు దాటాల్సిందే. వర్షం పడిందటే చాలు కావేటి వాగు ఉగ్రరూపం దాల్చుతుంది. దాంతో మండలంలోని వడ్డుగండ్ల, రసూల్లాపేట గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీటి ప్రవాహం పెరిగి వారం పాటు రాకపోకలు నిలిచిపోయాయి. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేని స్థితి. అత్యవసర పరిస్థితి ఏర్పడితే అంబులెన్సులు వడ్డుగండ్ల గ్రామానికి రాలేని దుస్థితి నెలకొంటుంది. ఇరు గ్రామాలకు రెండు వైపులా పంట పొలాలు ఉన్నాయి. దాంతో రైతులూ ఇబ్బంది పడుతున్నారు. ఎన్నికల సమయంలో నేతలు తమ గ్రామాలకు వచ్చి వాగుపై వంతెన నిర్మిస్తామని హామీలు ఇస్తున్నారే తప్ప సమస్య మాత్రం పరిష్కరించడం లేదని రెండు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన నిర్మించాలని వేడుకుంటున్నారు.

ధాన్యం తెచ్చుకోవడానికి ఆటంకం

పొలాల నుంచి ధాన్యం తెచ్చుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు వాగులో ఇరుక్కుపోతున్నాయి. పంట ఉత్పత్తులను చేనులోనే ఉంచుకొని అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి.

● కదిరి రమణయ్య, రైతు, వడ్డుగండ్ల



వాగు నీటిలో అవస్థలు పడుతున్న వాహనదారులు (ఫైల్)

వంతెన నిర్మాణానికి కృషి

ఎమ్మెల్యే గౌరు చరిత సమస్యను పరిశీలించి వంతెన నిర్మాణానికి రూ.30 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేయించి ఉన్నతాధికారులకు పంపించారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది.

● ఎం మోహన్, సాగునీటి సంఘం అధ్యక్షుడు, వడ్డుగండ్ల

24న జడ్పీ సర్వసభ్య సమావేశం

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశం ఈనెల 24న నిర్వ హించనున్నట్లు జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన ఈసమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రులు, కలెక్టర్లు, అధికారులు, ఎంపీలు, శాసన సభ్యులు హాజరు అవుతారని వివరించారు. వ్యవసాయం అనుబంధ శాఖలు, నీటియాజమాన్య సంస్థ, మత్స్యశాఖ, దేవదాయ శాఖలపై చర్చ ఉంటుందని, ఉమ్మడి జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు హాజరు కావాలని ఆయన కోరారు.

22 నుంచి కార్తీక ఉత్సవాలు

- భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు
- ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న ఈవో శ్రీనివాసరెడ్డి

మహానంది, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో ఈనెల 22 నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు కార్తీక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈవో మాట్లాడుతూ కార్తీక మాసంలో క్షేత్రాన్ని దర్శించుకోలేని భక్తుల కోసం పరోక్ష సేవలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రూ.2 వేలు దేవస్థానం అకౌంట్‌కు చెల్లిస్తే వారి పేరు, గోత్రాల మీద ప్రధాన గర్భాలయంలో అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్తీక మాసం ముగిశాక దాతల అడ్రస్‌కు స్వామి వారి తీర్థ ప్రసాదాలు పోస్టు ద్వారా పంపుతామన్నారు. కార్తీక మాసంలో రద్దీకి అనుగుణంగా భక్తులకు తెల్లవారుజామున 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. క్యూలైన్లలో పాలు, బిస్కెట్లు అందజేస్తామని చెప్పారు. కార్తీక నాలుగు సోమవారాల్లో జలహారతి ఇస్తామని తెలిపారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం రెండు ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆది, సోమవారాల్లో గర్భాలయంలో అభిషేకాలు రద్దు చేసి భక్తులకు సామూహిక అభిషేకాలకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. భక్తులు విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా దేవస్థానం కార్యాలయం సమీపంలోని పోచా విశ్రాంతి భవనాన్ని ఉచితంగా కేటాయిస్తామని ఈవో తెలిపారు. నవంబరు 18న ఆలయంలో లక్ష బిల్వార్చన, 19న కామేశ్వరీ దేవికి లక్ష కుంకుమార్చన, శాంతి కల్యాణాన్ని దాతలతో నిర్వహిస్తామన్నారు. ఎస్‌ఐ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా అదనపు సిబ్బందిని నియమించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈవో మధు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.

దక్షిణాసియాలోనే ఏఐ హబ్‌గా వైజాగ్

● బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వినూషారెడ్డి

9

మహానందిలో ఘనంగా ప్రదోషకాల పూజలు


నందీశ్వరుడికి క్షీరాభిషేకం చేస్తున్న వేదపండితులు

మహానంది, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో వెలసిన రాతి నందీశ్వరునికి ప్రదోషకాలంలో అభిషేకం,అర్చన పూజలను ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం ఆశ్వీజ బహుళ త్రయోదశి, మహాప్రదోషం పురస్కరించుకొని ఆలయంలో విశేష పూజలను వేదపండితులు నిర్వహించారు. ఈసందర్భంగా గణపతి పూజా, పుణ్యాహవాచనము, అంగపూజ, పీఠార్చన పూజలను వేదమంత్రాలతో జరిపారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు ఇవ్వాలి


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం

ఆత్మకూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులను ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వారు మాట్లాడుతూ.. కౌలు రైతులకు నష్టం చేసేలా తీసుకొచ్చిన చట్టాలను రద్దు చేయాలని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు కాకుండా భూస్వాములకు ఇవ్వడం సరికాదన్నారు. పంట నమోదు ఆధారంగా కౌలు రైతులందరికీ పెట్టుబడి సాయాన్ని రూ.20వేలు ఇవ్వాలని అన్నారు. అనంతరం ఏడీఏ హేమలతకు, డిప్యూటీ తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షుడు స్వామన్న , ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో గ్రంథాలయం ప్రారంభం

పాణ్యం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. శనివారం పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయాన్ని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ తమ విద్యార్థులు దాతలను కలిసి రూ. 80వేల విలువైన పుస్తకాలు సేకరించారన్నారు. అనంతరం విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో కోటయ్య, ప్రిన్సిపాల్ రామన్, హెచ్ఎం రాములునాయక్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

స్వచ్ఛమైన గాలితోనే సంపూర్ణ ఆరోగ్యం


మాట్లాడుతున్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతీబాయి

ఆత్మకూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛమైన గాలి తోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతీబాయి అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రమైన గాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్పైడర్ ప్లాంట్, స్నేక్ ప్లాంట్, పీస్‌లిల్లీ, అల్లోవీరా, డ్రసినా, పిల్లోడెండ్రాన్ తదితర మొక్కలు కాలుష్యాన్ని శుద్ధి చేస్తాయని తెలిపారు. ఈ మొక్కలను ఇంటి ఆవరణలో పెంచుకోవడం వల్ల గాలిలో ఉండే కాలుష్య కారకాలను శుద్ధి చేసి స్వచ్ఛమైన గాలిని ఇస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణ, రామకృష్ణారెడ్డి తదితరులున్నారు.

ఆత్మకూరులో కురిసిన వర్షం


పట్టణంలోని కేజీ రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

ఆత్మకూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం మధ్యాహ్నం వర్షం కురిసింది. కొంతమేర ఎండతీవ్రత ఉన్నప్పటికి ఆతర్వాత ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై సుమారు గంట పాటు ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని కర్నూలు - గుంటూరు జాతీయ రహదారితో పాటు పలు రహదారులపై వర్షపునీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు.

సుబ్బరాయుడి మృతి తీరని లోటు


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

నంద్యాల రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన, నిర్మాణం కోసం పరితపించిన విశ్రాంత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బరాయుడి మృతి రాయలసీమకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు తెలిపారు. శనివారం కర్నూలులో సుబ్బరాయుడి నివాసంలో ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కె.సి.కెనాల్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువ, తెలుగుగంగ ప్రాజెక్టుల పరిధిలో ఇంజనీర్‌గా వివిధ బాధ్యతలను నిర్వహిస్తూ రిటైర్ అయిన తర్వాత కూడా రాయలసీమ ప్రాజెక్టుల సాధనే తన జీవిత లక్ష్యంగా కృషి చేసిన వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జీన్ సీపీఐ మండల కార్యదర్శి నారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే లక్ష్యం

- రూ.75 లక్షలతో అభివృద్ధి పనులు
- న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : పట్టణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శనివారం పట్టణంలోని నందమూరినగర్, వైఎస్సార్ నగర్, ఆటోనగర్‌లో మొత్తం రూ.75లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ఈ అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కుందూ బ్రిడ్జి నుంచి పెట్రోల్ బంకు వరకు రూ.20లక్షల వ్యయంతో రోడ్డు ప్యాచ్ వర్క్స్, వైఎస్సార్ నగర్‌లో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఆటోనగర్‌లో రూ.40లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేశామన్నారు. నాణ్యతతో వేగంగా పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో 38వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి తాటికొండ బుగ్గరాముడు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, పీడీ వెంకటదాస్, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, నంద్యాల లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు నందం బాబురావు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయబద్ధంగా సమస్యలు పరిష్కరించండి

ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యలను న్యాయ బద్ధంగా పరిష్కరించాలని మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్ట ణంలోని 38వ వార్డు వైఎస్సా ఆర్ నగర్‌లో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎ లాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. స్వీకరించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, 38 వవార్డు టీడీపీ ఇన్‌చార్జి తాటికొండ బుగ్గరాముడు, మరాఠీ సూరీ తదితరులు పాల్గొన్నారు.


వార్డులో పర్యటిస్తున్న మంత్రి ఫరూక్

దుకాణాల కేటాయింపు

నంద్యాల రూరల్/కల్చరల్ , అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : దీపావళి సందర్భంగా టపాకాయల దుకాణాలు కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఎస్పీజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 63 టపాసుల దుకాణాలను లాటరీ పద్ధతి ద్వారా కేటాయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని చలనాలను పరిశీలించి దుకాణాలు కేటాయించామన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా వ్యాపారులు సూచనలు, నియమాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. టపాసులకు కొనుగోలు చేసేందుకు వచ్చే వారు వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలపరాదన్నారు.


లాటరీ ద్వారా దుకాణాలను కేటాయిస్తున్న అధికారులు


మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న హెచ్ఎం సుబ్బరాయుడు

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

కొత్తపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని వంట నిర్వాహకులకు గోకవరం హై స్కూల్ హెచ్ఎం సుబ్బ రాయుడు సూచించారు. శనివారం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అలాగే హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు సైతం భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశీలనలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, రామకృష్ణ, వెంకటాద్రి, ప్రతాప్, కిషోర్, కిరణ్ కుమార్ ఉన్నారు.

వాయు కాలుష్యాన్ని నియంత్రించాలి

ఆత్మకూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): వాయు కాలుష్యం నియంత్రణకు ప్రతిఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వాయు కాలుష్యం గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాతబస్టాండ్ ప్రాంగణంలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రపంచీకరణలో భాగంగా నానాటికి వాయు కాలుష్యం అధికమై ప్రజలు రోగాల బారిన పడాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. వీటి నియంత్రణకు ప్రతిఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవికుమార్, ఏఈ ఓబులేసు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పగిడ్యాల: కాలుష్యాన్ని నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని జడ్పీటీసీ సభ్యురాలు పుల్యాల దివ్య,


ఆత్మకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, అధికారులు


మిడతూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ఎంపీడీవో సుమిత్రమ్మ సూచించారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పగిడ్యాల ఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణంలో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దారు శివరాముడు, ఏపీవో మద్దిలేటి, ఏపీఎం చంద్రకళ, ఎంఈవో సుభాన్, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీలు, పారిశుధ్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు: మండల కేంద్రం మిడుతూరులో ప్రాజెక్టు డైరెక్టర్ డీఆర్డీఏ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడ్డారు. ప్రతి ఇంటి మీద సోలార్ ప్లాంట్లు బిగించుకోవాలని ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్డిఏ శ్రీధర్ రెడ్డి ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథ రామయ్య, సర్పంచు జయలక్ష్మమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు


మాట్లాడుతున్న నాగరాజు

నందికొట్కూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడుతున్న బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రాయలసీమ యూనివర్సిటీ అనుబంధ బీఈడీ కళాశాలు శ్రీ సాయి , శ్రీ సాయిబాబా, మదీన , హాజీ కరీం తదితర బీఈడీ కళాశాలలు ఇతర రాష్ట్రాల విద్యార్థులకు అడ్మిషన్ ఇచ్చి ఆంధ్ర విద్యార్థులకు సీటు ఇవ్వకుండా వెనక్కు పంపుతున్నారన్నారు. ఇలాంటి కళాశాలలపై రాయలసీమ యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులు రాఘవేంద్ర, శేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు దీపావళి


వివిధ వేషధారణలో విద్యార్థులు



నంద్యాల హాస్పిటల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శ్రీసంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించా రు. పాఠశాల చైర్మన్ సుధాకర్, కరస్పాండెంట్ రమ్యారెడ్డి విద్యార్థులు దీపావళి విశిష్టతను తెలియజేశారు. అలాగే పట్టణంలోని బాల అకాడమి పాఠశాలలో దీపావళి సందర్భంగా కరస్పాండెంట్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో లక్ష్మీపూజ చేశారు. విద్యార్థుల ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

చర్చిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్

- భారీగా ఆస్తి నష్టం


చర్చిలో కాలిపోయిన వస్తువులు

జూపాడుబంగ్లా, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తూడిచర్ల గ్రామంలోని ఏబీఎం చర్చిలో శుక్రవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. చర్చిలో ఉన్న టేబుల్‌ఫ్యాన్లు, కుర్చీలు, మైక్ సిస్టమ్, డెకరేషన్‌సామగ్రి పూర్తిగా కాలిపోయింది. స్థానికులు గమనించిన విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దాదాపు రూ. మూడులక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు సంఘపెద్దలు తెలిపారు. శనివారం ఉదయం గ్రామ సర్పంచు బాల మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శి పుల్లన్న యాదవ్ తదితరులు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

సబ్సిడీ శనగ విత్తనాలను సద్వినియోగించుకోవాలి


విత్తనాలను పంపిణీ చేస్తున్న ఏవో, కేసీ కెనాల్ డీసీ

గోస్పాడు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ శనగవిత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో స్వప్నిక అన్నారు. శనివారం తేళ్లపురిలో కేసీకెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు, టీడీపీ మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డితో కలిసి ఏవో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి 150క్వింటాళ్ల శనగ విత్తనాలు వచ్చాయని క్వింట రూ.7.800కాగా సబ్సిడీ రూ.1950పోగా రైతు వాటా రూ.5,850చెల్లించాల్సి ఉంటుందన్నారు. మండలంలో ఖరీఫ్‌లో ప్రధానంగా వేసే పప్పు శనగ విత్తనాలను రైతులు తమ పాస్ పుస్తకాలు తీసుకువచ్చి రైతు సేవా కేంద్రాల ద్వారా తీసుకో వాలన్నారు. సబ్సిడీ విత్తనాలను తేళ్లపురి, రాయపాడు, కూలూరు, గోస్పాడు, ఒంటివెలగల తదితర గ్రామాల రైతులు వినియోగించుకోవాలన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- రీజనల్ మేనేజర్ పవన్‌కుమార్


అంబులెన్సును తనిఖీ చేస్తున్న రీజనల్ మేనేజర్

పగిడ్యాల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, రోగులకు 108 అంబులెన్స్‌ల ద్వారా మెరుగైన సేవలు అందజేయాలని రీజనల్ మేనేజర్ పవ న్ కుమార్ ఆదేశించారు. శనివారం పగిడ్యాలలో 108అంబులెన్స్‌ను, రికార్డులను పరిశీలించారు. పనితీరు, అంబులెన్సులో ఉన్న సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందజేసేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రజలు అత్యవసరమైన పరిస్థితులలో మాత్రమే అంబులెన్సులను వినియోగించుకోవాలని, చిన్న విషయానికి ఫోన్లు చేసి ఆపదలో ఉన్న వారి సమయాని వృథా చేయరాదని కోరారు. ఆయన వెంట సిబ్బంది సురేష్ ఉన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి


ధన్వంతరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయీ బ్రాహ్మణుల సంక్షేమ సంఘం నాయకులు

ఆత్మకూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం ధన్వంతరి మహర్షి జయంతిని నాయీ బ్రాహ్మణుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ధన్వంతరీ చిత్రపటానికి ఆ సంఘం అధ్యక్షుడు శివపాములేటి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల మూల పురుషుడు ధన్వంతరీ మహర్షి అని కొనియాడారు. ధన్వంతరి దేవతల వైద్యుడిగా, ఆయుర్వేద పితామహుడిగా పేరుగాంచారని గుర్తుచేశారు. ధనత్రయోదశి రోజున ధన్వంతరిని పూజించడంతో ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని చెప్పారు. సమావేశంలో ఆసంఘం నాయకులు శివన్న, ఎల్లప్ప, వెంకటేశ్వర్లు, పెద్దస్వాములు, గాలెన్న, సుబ్బరాయుడు, అనిల్, రుద్రప్రసాద్, అనిల్, శేఖర్, రమణ, ప్రసన్న, శివదుర్గ, నాగేశ్వరరావు తదితరులున్నారు.

సమ్మెలో వైద్యాధికారులు

- ఇబ్బందులు పడుతున్నరోగులు
- 18 రోజులుగా స్టాఫ్ నర్సులే దిక్కు

కొత్తపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు సమ్మెబాట పట్టారు. దాంతో సరైన వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తపల్లి మండలంలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఒక్కొక్క పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా సమ్మెబాట పట్టడంతో గోకవరం, ఎర్రమటం పీహెచ్‌సీలలో స్టాఫ్ నర్సులే రోగులను పరిశీలించి వైద్యచికిత్సలు అందిస్తున్నారు. అయితే కొత్తపల్లి పీహెచ్‌సీలో మాత్రం యునాని వైద్యాధికారి వైద్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు నిత్యం పీహెచ్‌సీలకు వైద్యం కోసం వస్తున్నారు. వైద్యులు లేకపోవడంతో కొందరు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైద్యాధికారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెబాటను విరమింపజేసి గ్రామీణ ప్రాంతాల రోగులకు వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


గోకవరం పీహెచ్‌సీలో రోగులను పరీక్షిస్తున్న స్టాఫ్ నర్సు

ప్రజల ఆశీస్సులతో
మరిన్ని సేవా కార్యక్రమాలు

- బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి


హమాలీలకు దుస్తులు పంపిణీ చేస్తున్న బీసీ రాజారెడ్డి

బనగానపల్లె, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బనగానపల్లె ప ట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. శనివారం గుర్రెడ్డి కాలనీలో తన తండ్రి బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం బనగానపల్లె పట్టణం లోని 70 మంది హమాలీలకు సొంత నిధులు రూ.67వేలు విలువగల దుస్తులు పంపిణీ చేశారు. బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని హమాలీలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తన తండి బీసీ గుర్రెడ్డి 1993లో మృతి చెందారన్నారు. అప్పటినుంచి ఆయన పేరుపై ప్రతి ఏటా ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు.

ఇందులో భాగంగా 1994 నుంచి ప్రతి ఏటా పేద లకు, విద్యార్థులకు దుస్తులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ ఏ డాది 70మంది హమాలీలకు దుస్తులు పంపిణీ చేశామని చెప్పారు. డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ దివంగత బీసీ గుర్రెడ్డి ఆశయాలను బీసీరాజారెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. రిటైర్డు హెచ్ఎం ఐఎన్ ఫక్కీర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరు మీద బీసీ రాజారెడ్డి ఎన్నో సేవా కార్య క్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో హమాలీలు పాల్గొన్నారు.

తుంగభద్రమ్మ.. ఏమిటీ దుస్థితి



భారతదేశంలో నదిని తల్లిగా భావిస్తారు. నదీమతల్లిని పూజిస్తారు. అలాంటి నదీజలాలు కలుషితమవుతున్నాయి. దీనికి కారణం ఎవరు? ప్రజలా? పాలకులా? ప్రజల నిర్లక్ష్యం.. అధికారు అలసత్వం.. వెరసి స్వచ్ఛమైన జలాలతో ప్రవాహించాల్సి నది కలుషితమై.. దుర్గంధ భరితంగా మారింది. దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరు గాంచిన మంత్రాలయం వద్ద ప్రవహిస్తున్న తుంగభద్ర నది కలుషితమవుతుంది. గ్రామం నుంచి వచ్చిన మురుగంతా యథేచ్ఛగా నదిలో కలుపుతున్నారు. రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులు సైతం భరించలేని దుర్వాసనతో పుణ్యస్నానాలు చేసేందుకు అల్లాడిపోతున్నారు. గణేశ్ ఘాట్ వద్ద కాలువల ద్వారా మురుగు నదిలోకి వదిలి కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తుంగభద్రలో మురుగునీరు కలవకుండా ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని గ్రామస్థులు, భక్తులు కోరుతున్నారు.

● మంత్రాలయం, ఆంధ్రజ్యోతి

మనోహరం.. ఉల్లి తోరణం



మనిషి దేనినైనా సద్వినియోగం చేయగలడు అనేందుకు నిలువెత్తు నిదర్శనమే ఈ చిత్రం. ఇందులో కనిపిస్తున్నది తాడు వేలాడుతున్న ఉల్లిగడ్డలే అయినా ఈ ఉల్లిగడ్డలనే ఇంటికి తోరణంలా అలంకరించాడు ఓ రైతు. ఈ యేడు ఉల్లి అన్నదాతలకు కన్నీళ్లు పెట్టించింది. చాలామంది కర్షకులు పొలాల్లోనే ఉల్లి పంటను వదిలేశారు. ఈరైతు మాత్రం అందరిలా కాకుండా భిన్నం ఆలోచించాడు. ఓతాడు తీసుకొని ఉల్లిగడ్డలను ఒక్కొక్కటిగా జత చేసి తోరణంలా మార్చాడు. మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన ఉల్లి రైతు హనుమయ్యగారి మునిస్వామి. ఉల్లి విత్తనాల కోసం మంచి ఉల్లిగడ్డలను ఒక్కొక్కటిగా జతచేసి తన ఇంటి ఆవరణలో తోరణంగా అలంకరించాడు. అటుగా వెళ్లేవారికి ఇది ఎంతగానో ఆకట్టుకుంటోంది. రైతు తెలివిని ప్రజలు మెచ్చుకుంటున్నారు.

● కోసిగి, ఆంధ్రజ్యోతి

దక్షిణాసియాలోనే ఏఐ హబ్‌గా వైజాగ్

● బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వినూషారెడ్డి



కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దక్షిణాసియాలోనే విశాఖపట్నం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌గా నిలుస్తుందని ఏపీ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.వినూషారెడ్డి అన్నారు. నగరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం తీసుకున్న దూరదృష్టి నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం దేశంలోనే ప్రప్రథమ ఆర్టిఫిషియల్ నగరంగా రూపాంతరం చెందబోతుందన్నారు. ఇండియా ఆర్టిఫిషియల్ మిషన్‌ను 2024 మార్చిలో రూ.10,371 కోట్లతో ప్రారంభించిన కేంద్రం 2025 సెప్టెంబరులో నిధులను రూ.20వేల కోట్లకు పెంచిందన్నారు. ప్రధాని మోదీ చెప్పినట్లుగా భారతదేశం ఆర్టిఫిషీయల్ వినియోగదారుల నుంచి సృష్టికర్తలుగా మారాలని తెలిపారు. ఆల్ఫాబెట్ ఇంక్ (గూగుల్ పేరెంట్ కంపెనీ) భారత్‌లో యూఎస్‌ఏ బయట అతిపెద్ద ఆర్టిఫిషియల్ డేటా సెంటర్‌ను విశాఖలో నెలకొల్పనుందన్నారు. రూ.1.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టులో 1జీడబ్ల్యూ కంప్యూటర్ సెంటర్, 12 దేశాలను కలిపే అండర్ డిజిటల్ కేబుల్ నెట్‌వర్క్ ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ప్రకటించారన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతిపెద్ద ఎఫ్‌డీఐ పెట్టుబడి - కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం చేసిన సంవత్సర కాలం కృషికి ఫలితం అని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.1.8 లక్షల, పరోక్ష ఉద్యోగాలు వస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు వస్తున్నాయని, అసూయతో పారాసైట్, స్కావెంజర్ వంటి పదజాలంతో దూషించడం తగదని అన్నారు. వైజాగ్‌లో గూగుల్ పెట్టుబడిపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మీ పాలనలో ఎన్ని పెట్టుబడులు తీసుకువచ్చారో చెప్పాలన్నారు.

26న రాష్ట్ర స్థాయి డ్రాగన్ బోటు క్రీడాకారుల ఎంపిక పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 26వ తేదీన గార్గేయపురం సిటీ ఫారెస్ట్ చెరువు వద్ద రాష్ట్ర స్థాయి డ్రాగన్ బోటు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సంఘం కార్యదర్శి మంచికంటి అవినాశ్ శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలు స్త్రీ, పురుషులకు అండర్-23 పార విభాగంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు 26వ తేదీన ఉదయం 7 గంటలకు ప్రారంభిస్తామని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు డ్రాగన్ బోట్ ఇండియా అండ్ ట్రెడిషినల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబరు 24 నుంచి 27 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్‌లో జరిగే 12వ జాతీయ స్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో ఏపీ జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు రూ.100 ప్రవేశ రుసుంతో నేరుగా హాజరు కావాలని తెలిపారు. వివరాల కోసం 8143084479ను సంప్రదించాలన్నారు.

కోర్టు ఆదేశాల మేరకు వ్యక్తి అరెస్టు

గూడూరు అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఓ కేసు విషయంలో విచారణకు హాజరు కాకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు చనుగొండ్ల గ్రామానికి చిన్న మద్దిలేటిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. వివరాల మేరకు.. అదే గ్రామానికి చెందిన మల్లేశ్వరమ్మ నిందితుడిపై ఫిర్యాదు చేశారు. గూడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారి ఇచ్చిన నోటీసు ఇచ్చినా, నిందితుడు విచారణకు హాజరు కాలేదు. దీంతో నిదితుడిని అరెస్టు చేసేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు న్యాయస్థానాన్ని కోరగా, న్యాయయాధికారి ఆదేశం ఇచ్చారు. దీంతో నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని ఎస్ఐ తెలిపారు.

ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్‌నకు దరఖాస్తుల స్వీకరణ

నంద్యాల టౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్‌నకు ఈనెల 25నుంచి వచ్చే నెల 8వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాల్లో డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, పెయింటర్, మెషీనిస్ట్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మన్, సివిల్ విభాగాల్లో అప్రెంటిస్‌షిప్‌కు అవకాశం ఉందని తెలిపారు. ఆ జిల్లాల్లో ఐటీఐలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. అప్రెంటిస్‌షిప్ ఇండియా. గవర్నమెంట్.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 43 ఖాళీలు ఉన్నాయని, పూర్తి సమాచారం కోసం 08518-257025 నెంబరును సంప్రదించాలని సూచించారు.

సుమతీంద్ర తీర్థులకు బంగారు రథం



నూతనంగా తయారు చేయించిన బంగారు రథం ముందు పీఠాధిపతులు

మంత్రాలయం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం పూర్వపు పీఠాధిపతి సుమతీంద్ర తీర్థులకు కొత్త బంగారు రథాన్ని తయారు చేయించారు. తమిళనాడులోని శ్రీరంగం మఠానికి నంజనగూడ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు దాదాపు 4 కేజీల బంగారంతో తయారు చేయించిన రథాన్ని శనివారం ఇచ్చారు. దీంతో ఆయా మఠాధిపతులు రథానికి పూజలు చేసి ప్రారంభించారు. రథంపై సుమతీంద్ర తీర్థుల బృందావన ప్రతిమను అధిష్ఠించి ఊరేగించారు.

సంప్రదాయాలు ఉట్టిపడేలా కర్నూలు ఉత్సవ్

టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య



సమావేశంలో మాట్లాడుతున్న పత్తి ఓబులయ్య

కర్నూలు కల్చరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా 'కర్నూలు ఉత్సవ్'ను నవంబరు ఒకటి నుంచి ఏడో తేదీవరకు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు కళారత్న పత్తి ఓబులయ్య అన్నారు. శనివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో కళాక్షేత్రం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ తర్వాత ఆ స్థాయిలో కర్నూలు ఉత్సవ్‌ను జయప్రదం చేసేందుకు కళాకారులు సహకరించాలని కోరారు. ఈ ఉత్సవ్‌లో ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులను అతిథులుగా ఆహ్వానిస్తున్నామని, అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని తీర్మానించామని తెలిపారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఏపీ నాటక అకాడమీ, టీజీవీ కళాక్షేత్రం సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతిరోజూ నాటకం, సాహిత్యం, సంగీతం, హార్మోనిస్టులు, నేపథ్య గాయకులు ప్రతి రోజూ వారి సేవలను గుర్తు చేస్తూ పది మందిని సత్కరిస్తామన్నారు. ఎంపిక ప్రక్రియను గజల్ గాయకుడు మహమ్మద్ మియా, ఎర్రమ పాండురంగయ్య, ఇనాయతుల్లా, గాండ్ల లక్ష్మన్న, జీవీ శ్రీనివాసరెడ్డి, సంగా ఆంజనేయులు పర్యవేక్షిస్తారన్నారు. ఏపీ అవతరణ సందర్భంగా ఒకటో తేదీన కలెక్టర్ కార్యాలయం నుంచీ టీజీవీ కళాక్షేత్రం వరకు నగర ప్రముఖులు, కళాకారులు, సాహిత్యవేత్తలతో కలిపి వెయ్యి మందితో భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కర్నూలు ఉత్సవ్‌కు రాష్ట్ర సాంస్కృతిక శాఖ కొంత మేరకు ఆర్థిక సహాయం అందిస్తుందని ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో కళాక్షేత్రం ప్రతినిధులు సి.యాగంటీశ్వరప్ప, పి.రాజారత్నం, కేవీ రమణ, పీపీ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు టీజీవీ కళాక్షేత్రంలో హరికథ ప్రదర్శన

నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి 7 గంటలకు వారం వారం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా టీటీడీ దేవస్థానం హరికథా భాగవతారిణి లక్ష్మీ మహేష్‌చే 'శ్రీకృష్ణ రాయబారం హరికథ' ప్రదర్శన ఉంటుందని కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య తెలిపారు.

జగన్ మెప్పు కోసం విరూపాక్షి ఆరాటం

● ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలే బుద్ధి చెబుతారు

● ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి



ఆలూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): వైఎస్ జగన్ మెప్పు కోసం ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి ఆరాట పడుతున్నారని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్రమోదీని కలిసి వాల్మీకుల సమస్యలు, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణపై వివరిస్తూ వినతి పత్రం ఇచ్చానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధానికి ఎమ్మెల్యే ఏ భాషలో సమస్యలను వివరించారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు తెలుగు తప్ప హిందీ, ఇంగ్లీష్ భాషలు రావన్నారు. మీడియాలో ఉనికి కోసం ఇలా ఫేక్ ప్రచారాలు చేసుకోవడం తగదన్నారు. అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై మరోసారి విమర్శలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. టీడీపీ నాయకులు కురువ జయరాం, సాలీసాహెబ్, వీరనాగప్ప, కిషోర్ పాల్గొన్నారు.

బాధితులకు బంగారం అప్పగింత

నంద్యాల టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఫిర్యాదు అందిన గంటన్నర వ్యవధిలోనే ఆటోలో మరిచిపోయిన బ్యాగ్‌ను కనిపెట్టి 9 తులాల బంగారాన్ని బాధితునికి అప్పగించినట్లు నంద్యాల వన్‌టౌన్ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం సీఐ తెలిపిన వివరాలివీ.. నంద్యాల నడిగడ్డకు చెందిన షేక్ రెహమాన్ ఈ నెల 17వ తేదీన సాయంత్రం 6.30 గంటలకు కుటుంబ సభ్యులతో కలిసి కోయిలకుంట్ల వెళ్లడానికి నడిగడ్డలో ఆటో ఎక్కి ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లారు. అయితే ఆటోలో ఆయన భార్య హ్యాండ్ బ్యాగ్ మరిచిపోయి అలాగే ఆటో దిగి వెళ్లారు. ఆ బ్యాగ్‌లో దాదాపు 9 తులాల బంగారం ఆభరణాలు ఉన్నట్లు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే స్థానిక పోలీసులు ఉన్నతాధికారులకు తెలియజేసి, తమతో పాటు క్రైం టీమ్ సభ్యులు కలిసి ఆర్టీసీ బస్టాండ్‌లోని సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని సీసీ కెమెరాలు పరిశీలించారు. ఆటోను గుర్తించి, ఆటోలోని బంగారు నగల బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని ఫిర్యాదుదారుడికి అప్పగించినట్లు తెలిపారు. ఈ ఘటనలో వెంటనే స్పందించి ఆటోను ట్రేస్ చేయడంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుళ్లు రమణ, సుబ్బయ్య, కానిస్టేబుల్స్ అమీర్, గురుశేఖర్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

వ్యక్తి ఆత్మహత్య

మంత్రాలయం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలోని రామచంద్ర నగర్‌కు చెందిన బంగి రామాంజనేయులు (43) ఆత్మహత్య చేసుకున్నాడు. మంత్రాలయం హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాలివీ.. రామాంజనేయులు ఏడాది నుంచి భార్యపిల్లలకు దూరంగా ఉంటూ బేల్దారు కూలీగా పని చేసేవాడు. మానసికస్థితి బాగలేకపోవడంతో మనస్తాపనికి గురై అభయ ఆంజనేయస్వామి గుడి ఎదురుగా ఉన్న తన పొలంలోని రేకుల షెడ్డులో శుక్రవారం తన పంచాతో ఉరివేసున్నాడు. శనివారం పొలంలో వాసన రావడంతో గమనించి పని మనుషులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని కిందికి దించి పరిశీలించారు. రామాంజనేయులు భార్య ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రధాని పర్యటన విజయవంతం: కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన విజయవంతమైందని కలెక్టర్ ఏ.సిరి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులందరూ కష్టపడి పనిచేశారని, వారందరిని ఆమె అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు బాగా చేశారని సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అభినందిం చారని తెలిపారు.

జిల్లాలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు..

9 నెలల్లో 6,858 డ్రంకెన్ డ్రైవ్, 13,555 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు

కర్నూలు క్రైం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పోలీసులు శనివారం డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సమాచారం మేరకు.. 9 నెలల్లో మొత్తం 6,858 డ్రంకెన్ డ్రైవ్ కేసులు, 13,555 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదయ్యాయి. పోలీస్ స్టేషన్‌లలో మైనర్లకు, మందుబాబులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. చేశారు. పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి హెచ్చరించారు.

వైద్యుల సమ్మెతో జీతాల సమస్య

సీహెచ్‌వోలకు డ్రాయింగ్ పవర్స్ ఇవ్వాలి

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పీహెచ్‌సీ వైద్యులు సమ్మెలో ఉండటంతో ఉద్యోగులకు జీతాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశముందని తెలుగు నాడు వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మాట్లాడుతూ ప్రతి నెల 20వ తేదీనాటికి జీతాల బిల్లులను ట్రెజరీకి పంపాలని అప్పుడే 1వ తేదీకి జీతాలు జమ అవుతాయన్నారు. ప్రభుత్వం స్పందించి డ్రాయింగ్ పవర్స్‌ను సీహెచ్‌వోలకు బదలాయించాలని కోరారు. ఈమేరకు వైద్యఆరోగ్య శాఖ మంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీకి మెయిల్ పంపామన్నారు.

సురక్షితమైన వైద్యం కోసమే స్కిల్ ల్యాబ్

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రోగులకు సురక్షితమైన వైద్యాన్ని అందించడానికి స్కిల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసినట్లు కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే.చిట్టినరసమ్మ అన్నారు. శనివారం మోర్గన్ సెమినార్ హాలు, స్కిల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ల్యాబ్ వల్ల వైద్య విద్యార్థులు వైద్యసేవలో నైపుణ్యాలను సాధన చేసుకోవచ్చన్నారు. మోర్గన్ సెమినార్ హాలు, స్కిల్ ల్యాబ్ నిర్మాణానికి కేఎంసీ 1985 బ్యాచ్ విద్యార్థులు డా.అడ్రుస్ జేసుదాస్, డా.ఎస్. చంద్రశేఖర్‌తో పాటు వైద్యలను ప్రిన్సిపాల్ అభినందించారు. అనస్థీషియా హెచ్‌వోడీ డా.విశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, వైస్ ప్రిన్సిపాల్ డా.విజయానంద బాబు, డా.రేణుకాదేవి, ప్రొఫెసర్లు డా.సుధీర్, డా.రామశివనాయక్, సీఎస్ఆర్ఎంవో డా.వెంకటరమణ, పీజీలు వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.



స్కిల్ ల్యాబ్ ప్రారంభోత్సవంలో కేఎంసీ ప్రిన్సిపాల్ చిట్టి నర్సమ్మ, వైద్యులు

30 క్వింటాళ్ల పత్తి చోరీ



ఘటనా స్థలం వద్ద విచారిస్తున్న పోలీసులు

గోనెగండ్ల, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని కున్నూరు గ్రామంలో ఓ పొలంలో శనివారం తెల్లవారుజామున పత్తి చోరీ జరిగింది. వివరాలివీ.. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రమణ చౌదరి 23 ఎకరాలలో పత్తి సాగు చేశారు. పొలంలోనే షెడ్డు ఏర్పాటు చేసి దిగుబడిని అందులోనే నిల్వ ఉంచారు. ప్రస్తుతం ప్రభుత్వం పత్తిపంటకు మంచి ధర ప్రకటించడంతో నిలువ చేసి ఒకేసారి విక్రయించాలని భావించి ప్రతి రోజు తీసిన పత్తిని షెడ్డులోనే నిల్వ చేశారు. మొదట్లో కేవలం 20 క్వింటాళ్ల పత్తిని మా త్రమే విక్రయించారు. షెడ్డులో దాదాపు 60 క్వింటాళ్ల వరకు పత్తిని నిల్వ చేశారు. వంద బస్తాల పత్తిని వాహనంలో శనివారం తెల్లవారుజామున ఎత్తుకెళ్లారు. రమణ చౌదరి ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారిస్తున్నారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

బనగానపల్లె, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 23న నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఒక ప్రకటనలో శనివారం కోరారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా జరుగుతుందని, పది ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పది, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ప్రయోజనం

డోన్ టౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో సాధారణ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని ఎంపీడీవో జి.వెంకటేశ్వరరెడ్డి, ఆర్టీవో క్రాంతి కుమార్, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం పరిధిలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సందర్భంగా ఆటో మొబైల్ ఎగ్జిబిషన్, బైక్ ర్యాలీని వారు జెండా ఊపి వారు ప్రారంభించారు. ఆర్టీవో కార్యాలయ సిబ్బంది, స్థానిక డీలర్లు, డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

పరిసరాల శుభ్రతే లక్ష్యం

పరిసరాల శుభ్రతే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా ఆళ్లగడ్డ, డోన్, బనగానపల్లె, కోవెలకుంట్ల, ప్యాపిలి, బేతంచెర్ల, కొలిమిగుండ్ల, చాగలమర్రి, రుద్రవరం, ఉయ్యాలవాడ, సంజామల మండలాల్లో అన్ని శాఖాల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ర్యాలీలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలు నాటారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



ఆహోబిలం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటుతున్న వైద్యాధికారులు



చాగలమర్రిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సచివాలయ ఉద్యోగులు



డోన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు



ఉయ్యాలవాడలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



బేతంచెర్లలో..

ప్రజల ఆశీస్సులతో

మరిన్ని సేవా కార్యక్రమాలు

మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



హమాలీలకు దుస్తులు పంపిణీ చేస్తున్న బీసీ రాజారెడ్డి

బనగానపల్లె, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. శనివారం గుర్రెడ్డి కాలనీలో తన తండ్రి బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం బనగానపల్లె పట్టణం లోని 70 మంది హమాలీలకు సొంత నిధులు రూ.67వేలు విలువగల దుస్తులు పంపిణీ చేశారు. బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని హమాలీలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తన తండి బీసీ గురెడ్డి 1993లో మృతి చెందారన్నారు. అప్పటినుంచి ఆయన పేరుపై ప్రతి ఏటా ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా 1994 నుంచి ప్రతి ఏటా పేద లకు, విద్యార్థులకు దుస్తులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ ఏ డాది 70మంది హమాలీలకు దుస్తులు పంపిణీ చేశామని చెప్పారు. డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ దివంగత బీసీ గుర్రెడ్డి ఆశయాలను బీసీరాజారెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. రిటైర్డు హెచ్‌ఎం ఐఎన్ ఫక్కీర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరు మీద బీసీ రాజారెడ్డి ఎన్నో సేవా కార్య క్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో హమాలీలు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

- అధికారుల పనితీరుపై జడ్పీ చైర్మన్ అసంతృప్తి



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. రెవెన్యూ, పంచాయతీ, వ్యవసాయం, వైద్యం తదితర శాఖల అధికారుల పనితీరుపై ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలు, భూములను కొందరు దళారులు బహిరంగంగా విక్రయాలు సాగిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రెవెన్యూ అధికారులను జడ్పీ చైర్మన్ ప్రశ్నించారు. వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు. రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తలనాలు అందించి ఆదుకోవాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రసాదరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, ఏఈవో వనిత, ఎంఈవో అబ్దుల్‌కలాం, ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీకాంతరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యాగంటి క్షేత్రానికి వెండి గిన్నె విరాళం

బనగానపల్లె, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): యాగంటి ఉమామహేశ్వర స్వామివారికి కడప జిల్లా బద్వేలుకు చెందిన పొన్నవోలు గోవర్దన్‌రెడ్డి, సాహిత్య అనే భక్తులు శనివారం వెండి తీర్థపు గిన్నెను విరాళంగా అందించారు. దీని విలువ సుమారు రూ.45వేలు ఉంటుందని ఆలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేశ్, పూజారి చిన్న పాల్గొన్నారు.



వెండి గిన్నెను అందజేస్తున్న దాతలు

బాణసంచా దుకాణం తనిఖీ

ఆళ్లగడ్డ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నంద్యాల రస్తా జాతీయ రహదారి పక్కన ఉన్న వినాయక క్రాకర్స్ హోల్ సెల్ దుకాణాన్ని తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ నాగరాజు శనివారం తనిఖీ చేశారు. క్రాకర్స్ పైన ప్యాకింగ్ పైన తయారు చేసిన తేదీ, సంవత్సరం లేక పోవడంపై ఆయన యజమానులను ప్రశ్నించారు. క్రాకర్స్ దుకాణం పై రూ.15వేలు జరిమానా తోపాటు రెండు కేసులు నమొదు చేసినట్లు నాగరాజు తెలిపారు.

చందాలు వేసుకొని రోడ్డు నిర్మాణం

కొలిమిగుండ్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): తమ సొంత నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మించుకున్న ఉమ్మాయిపల్లె గ్రామస్థులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామం నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం గుండం అంజనేయస్వామికి రహదారి అధ్వానంగా ఉందని, ఎన్నో ఏళ్లుగా పలు పార్టీల ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో గ్రామస్థులే స్వయంగా ఎకరాకు రూ.1000 చందాలు వేసుకొని 2.5 కిలో మీటర్లు గ్రావెల్ రోడ్డు నిర్మించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఓబులేరెడ్డి, ఎంపీటీసీ రామక్రిష్ణారెడ్డి, నాయకులు ఇలిక్యాల బాలిరెడ్డి, కొండయ్యగౌడు, చంద్రమోహన్, చిన్నబాబు పాల్గొన్నారు.

వాహనాల బహిరంగ వేలం

డోన్ రూరల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): డోన్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు శనివారం ఎక్సైజ్ అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. ఆరు వాహనాలకు వేలం నిర్వహించగా.. ప్రభుత్వానికి రూ.20 వేలు జీఎస్టీ ద్వారా రూ.3,600ల ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ ప్రొహిబిషన్ ఇన్స్‌పెక్టర్ సోమశేఖర్‌రావు తెలిపారు.

జూదరుల అరెస్టు

కోవెలకుంట్ల, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని అమడాల గ్రామ శివారుల్లో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి శనివారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.9500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

రాజంపేట, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని రాయచోటిలో రోడ్డు పాలకేంద్రం సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు గాయాలపాలయ్యాడు. మండలంలోని అన్నమాచార్య యూనివర్శిటీలో నంద్యాల జిల్లా కోవెలకుంట్లకు చెందిన కె.మహేంద్రారెడ్డి (18), కె.నరసింహులు బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. శనివారం సాయంత్రం వారు బైక్‌పై పుల్లంపేట మండలం ఎస్‌ఆర్ పాలెంలోని అటవీశాఖ పార్కుకు వెళ్లి తిరిగి వస్తుండగా వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఫ్లెక్సీ స్టాండును ఢీకొన్నారు. ప్రమాదంలో మహేంద్రారెడ్డి అక్కడిక్కడే మృతిచెందగా వెనుక కూర్చున్న నరసింహులు గాయపడ్డాడు. క్షతగాత్రుడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు



మార్కెట్ యార్డు చైర్మన్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

కోవెలకుంట్ల, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని బనగానపల్లె మార్కెట్‌యార్డు చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం కోవెలకుంట్ల పట్టణంలోని శ్రీవాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అధ్యక్షతన ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బనగానపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ హాజరై మాట్లాడారు. అనంతరం ఆయనను అధ్యాపకులు సన్మానించారు.